NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2014

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER I

Time: 2 hours | 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 11 pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2014 

## SECTION A

1. ఏ భాగము

గ్రహించుట

ఈ క్రింది ఇచ్చిన పాఠం చదివి అర్ధంగ్రహించి

ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండు

### ఉపాయం

అడవిలోన ఉన్నదొక్క పెద్ద మర్రిచెట్టు
చెట్టుపైన ఉంటుందో చిట్టిపొట్టి కాకి
చెట్టుక్రింది పుట్టలోన నివసించే పాము
గూటిలోన కాకిలేని సమయానికి వేచి
చెట్టు పాకి కాకి గుడ్ల నారగించు రోజూ.
నానాటికి కాకి సంతు నాశనమగుచుండె
ప్రతిదినమీ వరుసచూచి కాకి ఖేద మొందె.
పాము కొక్క గుణపాఠం చెప్పాలని కాకి
వేచియుండె ఒక చక్కని అవకాశం కోసం.

అడవి సమీపంబులోన ఉన్నదొక్క నగరు
ఆ పట్టణమేలువాడు అరివీరుడు రాజు
ఆ రాజుగారి కున్నదొక్క చక్కని పూదోట
తోట మధ్య స్నానాలకు సరస్సొకటి కలదు.
ఒక్కనాడు రాణివాసమంతగూడి సంతసమున
సరసిలోన జలకమాడ పూదోటకుతరలి వచ్చె.
మెడల్లోని రత్నహారములను తీసి గట్టు మీద
పెట్టివారు స్నానాలకు కొలను నీట దిగిపోయిరి.
దీని జూచె కాకి అచటి తరువు మీదినుండి
ఈ అదనులోన కాకి కొక్క ఉపాయంబు తట్టె.

IEB Copyright © 2014



పొంచి పొంచి పొంచి హారమొకటి ముక్కుకరచి
ఎగిరి వెళ్ళి పుట్టవున్న చెట్టు మీద వాలి
పుట్టలోన హారమ్మును నిబ్బరముగ జారవిడిచి
రెక్కలార్చి పాముపీడ విరుగుటకై వేచియుండె.
ఇదిచూచిన రాణులెల్ల హాహాయని అరచిరపుడు
కేకలు విని రాజభటులు కాకిని వెన్నంటినారు
వెన్నంటిన రాజభటులు కాకి పనిని చూచి
గునపాలతో పుట్టనంత తవ్విపోసినారు.
పుట్టలోని పాము బుస్సు బుస్సు మనుచు లేచె
భటులందరు ఆ పామును బడిసెలతో పొడిచిచంపి
దొరికిన ఆ హారమ్మును రాణులకందించినారు
ఉపాయంబు తోడ కాకి పామును చంపించివేసె
అపాయమ్ము తప్పిపోవ హాయిగ కాలం గడిపె.

(డా. డి. సాంబమూర్తి)

IEB Copyright © 2014

## ప్రశ్నలు

1.1 ఈ పదాలకు అర్థాలు వ్రాయండి:

1.1.1 తరవు – చెట్టు (2)

1.1.2 రాణివాసం – అంత:పురం (2)

1.1.3 నివసించు – ఉండు (2)

1.1.4 అరివీరుడు – శత్రువులకు శూరుడు (2)

1.1.5 ఆరగించు – తిను (2)

1.1.6 సమీపం – దగ్గర (2)

1.1.7 నాశనం – చెట్టు (2)

1.1.8 సంతోసం – ఆనందం (2)
**[16]**

1.2 ఈ క్రింది పదాలను సొంతవాక్యాల్లో వ్రాయండి:

1.2.1 తరలివచ్చు (1)

1.2.2 దిగిపోవు (1)

1.2.3 జారవిడుచు (1)

1.2.4 చంపించివేయు (1)

1.2.5 కాలంగడుపు (1)

1.2.6 వెన్నంటు (1)

1.2.7 తప్పిపోయు (1)
**[7]**

IEB Copyright © 2014

1.3 ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:

1.3.1 కాకి ఎక్కడ ఉండేది ? (2)

1.3.2 కాకికి ఎందుకు దుఃఖం కల్గింది ? (2)

1.3.3 కాకి ఎలాంటి అవకాశంకోసం చూసింది ? (2)

1.3.4 పూదోటకు ఎవరు వచ్చారు ? (2)

1.3.5 రాణివాసం పూదోటకు రావటానికిగల కారణమేమిటి ? (2)

1.3.6 పాము హారాన్ని ఏం చేసింది ? (2)

1.3.7 రాజభటులు ఏం చేశారు ? (2)

1.3.8 రాణులంతా ఎందుకు అరిచారు ? (2)

1.3.9 నిబ్బరంగా మనిషి ఎప్పుడుంటాడు ? (2)

1.3.10 ఈ కథలోని నీతి ఏమిటి ? (2)

**[20]**

1.4 ఈ క్రింది పదములను కలిపి వ్రాయండి (సంధులు):

1.4.1 వేచి + ఉండె (2)

1.4.2 రెక్కలు + ఆర్చి (2)

1.4.3 రాణులు + కండించినారు (2)

1.4.4 చిన్న + అన్న (2)

1.4.5 లేచి + అప్పుడు (2)

**[10]**

IEB Copyright © 2014

1.5 క్రింది వాక్యాల్లోని ఖాళీలను పాఠంలోని పదాలతో పూర్తి చేయండి :

1.5.1 చెట్టుపైన ఉంటుందో ____________ కాకి. (1)

1.5.2 ________________ కాకలేని సమయానికి. (1)

1.5.3 పాము కొక్క ________________ చెప్పాలని కాకి. (1)

1.5.4 ఆ __________________ అరివీరుడు. (1)

1.5.5 మెడల్లోని ___________ తీసి గట్టు (1)

1.5.6 _______________ పాముపీడ విరుగుటక్కై వేచియుండె. (1)

1.5.7 గునపాలతో పుట్టునంత _________________ (1)

**[7]**

**60 marks**

IEB Copyright © 2014

**SECTION B**

1. వ భాగము

ఈ క్రింది ఇచ్చిన పాఠము చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

<u>తెనాలి రామకృష్ణుడు - ఉపాయం</u>

శ్రీ కృష్ణదేవరాయలు వారి తోటలో బూడద గుమ్మడి కాయలు కాశాయి. కాసిన కాయలన్నిటినీ ఎవరో దొంగ-లిస్తున్నారు. ఈ దొంగతనం సంగతి రాయలవారి దాకా వెళ్ళింది.

భటులు గుమ్మడి కాయల దొంగ ఎవరో తెలుసుకోలేకపోయారు. తోటలో కాపలా కాస్తున్న వీరయ్య, మల్లయ్య, లింగయ్యల మీద అనుమానం వచ్చింది. వారిని నేరుగా రాయలవారి ఆస్థానానికి తీసుకుని వెళ్ళారు. ఆ కొలువులో "వికటకవి" తెనాలి రామకృష్ణుడు కూడా ఉన్నాడు. రాయలవారు ఈ సమస్యను వికటకవికి అప్పచెప్పారు.

రామకృష్ణుడు ఆ ముగ్గురిని పిలిచాడు. మంత్రించి ఇచ్చానని చెప్పి, ఒక్కొక్కరికి ఒక్కొక్క పుల్ల ఇచ్చాడు. ఎవరు దొంగతనం చేస్తే, వారికిచ్చిన పుల్ల మరుసటిరోజుకు ఒక అంగుళం పెరుగుతుందని చెప్పాడు. జాగ్రత్తగా మరునాడు ఆ పుల్లలను తీసుకుని రమ్మనమని కూడా చెప్పారు.

ముగ్గురూ ఇళ్ళకు వెళ్ళారు. మల్లయ్య తనకిచ్చిన పుల్ల ఎక్కడ

పెరుగుతుందో అని భయపడి ఒక అంగుళం తుంచాడు.

ముగ్గురూ తమకిచ్చిన పుల్లలు తీసుకుని ఆస్థానానికి వచ్చారు. ఇద్దరి పుల్లలు అలాగే ఉన్నాయి. ఒకరి పుల్ల విరిచి ఉండటం రామకృష్ణుడు గమనించాడు. దొంగ దొరికి పోయాడు. అతడు తాను ఎలా దొరికి పోయిందీ తెలుసుకున్నాడు. సిగ్గుపడ్డాడు. క్షమాపణ వేడుకున్నాడు. రాయలవారు అతనిని మందలించి వదిలేశారు.

## ప్రశ్నలు

1.1 క్రింది పదములను సరిగా వ్రాయండి :

1.1.1 దింగా తనం (1)

1.1.2 గయ్యాడి కాయ (1)

1.1.3 గామ నీంచాడు (1)

1.1.4 టుకవికవి (1)

1.1.5 ఊంపయం (1)

**[5]**

IEB Copyright © 2014

1.2 ఖాళీలను పూరించండి :

1.2.1 రామకృష్ణుడు ఆ ________________ పిలిచాడు.

1.2.2 ఈ దొంగతనం ______________ రాయలవారి దాకా వెళ్ళింది.

1.2.3 రాయలవారు అతనిని ______________ వదిలివేశారు.

1.2.4 ఒక్కొక్కరికి ________________ పుల్ల ఇచ్చాడు.

1.2.5 ఒకరి పుల్ల విరిచి ______________ రామకృష్ణుడు గమనించాడు. **[5]**

1.3 ఈ క్రింది వాక్యములు <u>అవును</u> లేక <u>కాదు</u> వ్రాయండి :

1.3.1 రాయలవారి తోటలో పనస కాయలు దొంగతనం జరిగింది.

1.3.2 కాపలా దారులు దొంగను పట్టుకున్నారు.

1.3.3 రాయలవారు స్వయంగా ఈ సమస్యను పరిష్కరించారు.

1.3.4 వికటకవి మంత్రించిన నిమ్మపండు ఇచ్చాడు.

1.3.5 దొంగకు భయం వేసి పుల్లను ఒక అంగుళం విరిచాడు.

**[5]**

1.4 క్రింది పదములకు స్త్రీలింగం వ్రాయండి :

1.4.1 బాలుడు (1)

1.4.2 రాజు (1)

1.4.3 కొడుకు (1)

1.4.4 ఉపాధ్యాయుడు (1)

1.4.5 మేనమామ (1)

**[5]**

**20 marks**

2. వ భాగము

2.1 ఈ క్రింది ఇచ్చిన పద్యములు చదివి వాటి తగిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

కూరిమిగల దినములలో
నేరము లెన్నడును గలుగ నేరవు, మఱి యా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ !

కనకపు సింహాసనమున
శునకము గూర్చుండబెట్టి శుభలగ్నమునం
దొనరగ పట్టము కట్టిన
వెనుకటి గుణ మేల మాను వినురా సుమతీ !

కొఱగాని కొడుకు పుట్టిన
కొఱగామియెకాదు తండ్రి గుణముల చెఱచున్
చెఱకుతుద వెన్ను పుట్టిన
చెఱకున తీపెల్ల చెఱచు సిద్ధము సుమతీ !

ఈ పద్యములకు ఖాళీలను పూర్తి చేయండి :

2.1.1 నేరము ______________ గలుగ (2)

2.1.2 నేరములే ______________ నిక్కము (2)

2.1.3 శునకము ______________ బెట్టి (2)

2.1.4 ______________ పట్టము కట్టిన (2)

2.1.5 చెఱకున తీ ______________ సిద్ధము (2)

**[10]**

IEB Copyright © 2014

2.2 ఈ క్రింది పూవులు పద్యము చదివి దాని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

## పూ వు లు

పూవులు పూవులు రంగుల పూవులు
పూలతోటలో పూచిన పూవులు
మంచి మంచి చేమంతి పూవులు
రంగు రంగుల గులాబి పూవులు
కొల్లలు కొల్లలు తెల్లమల్లెలూ
పచ్చ పచ్చ సంపంగి పూవులూ
సన్నజాజులూ పొన్నపూవులూ
పారిజాతములు బంతిపూవులూ
మొగలిపూవులు, ములుగోరింటలు
మంకెనపూవులు, మందారములూ
గన్నేరులు, చెంగల్వపూవులూ
కమ్మని వాసన కలిగిన పూవులు
పూవులు. పూవులు రంగుల పూవులు

2.2.1 బడితోటలో ఏ పూవులు ఉన్నవి ? (4)

2.2.2 వాని రంగులు ఏమి ? (2)

2.2.3 మీ ఇంటిలో ఏ పూలచెట్లు ఉన్నవి ? (4)

**[10]**

**20 marks**

**Total: 100 marks**

IEB Copyright © 2014